
ప్రథమ అధ్యక్షత్వ సందేశము, ఫిబ్రవరి 2015

**అధ్యక్షులు**
**హెన్రీ బి. ఐరింగ్ చేత**
ప్రథమ అధ్యక్షత్వములోని
మొదటి సలహాదారులు



# సాక్ష్యము మరియు మార్పు

సత్యమును గూర్చి సాక్ష్యమును పొందుట మరియు నిజముగా పరివర్తన చెందుట మధ్య తేడా ఉన్నది. ఉదాహరణకు, గొప్ప అపొస్తలుడైన పేతురు యేసు దేవుని యొక్క కుమారుడని తాను ఎరుగుదునని రక్షకునికి తన సాక్ష్యమిచ్చాడు.

"(యేసు)—మీరైతే నేను ఎవడనని చెప్పుకొనుచున్నారని వారి నడిగెను?

"అందుకు సీమోను పేతురు నీవు సజీవుడగు దేవుని కుమారుడవైన క్రీస్తువని చెప్పెను.

"అందుకు యేసు సీమోను బర్‌యోనా, నీవు ధన్యుడవు పరలోకమందున్న నా తండ్రి ఈ సంగతి బయలుపరచనేకాని నరులు నీకు బయలు పరచలేదు" (మత్తయి 16:15–17).

అయినప్పటికిని, తరువాత, పేతురుకు తన ఉత్తరువునందు, నిజముగా మారుటకు మరియు జీవితకాలము కొరకు ఆ మార్పును విస్తరించుటకు ప్రభువు అతనికి మరియు మనకు ఒక మార్గదర్శినిచ్చారు. యేసు దానిని ఈ విధంగా చెప్పారు: "నీ మనసు తిరిగిన తరువాత నీ సహోదరులను స్థిరపరచుమని చెప్పెను" (లూకా 22:32).

యేసు క్రీస్తు యొక్క నిజముగా మార్పు చెందిన శిష్యునిగా ఆలోచించి, అనుభూతిచెంది, మరియు పని చేయుటకు ఒక సాక్ష్యమును కలిగియుండుటను దాటి వెళ్ళాల్సిన గొప్ప మార్పు ఇంకా ఉందని యేసు పేతురుకు బోధించారు. మనమందరము కోరే బలమైన మార్పు అది. ఒకసారి దానిని మనము పొందాక, మన మర్త్య శిక్షణ ముగిసేవరకు ఆ మార్పు కొనసాగుట మనకవసరము (ఆల్మా 5:13–14 చూడుము).

కొన్ని ఆత్మీయ శక్తిగల గొప్ప క్షణములను కలిగియుండుట సరిపోదని మన స్వంత అనుభవము నుండి మరియు ఇతరులను గమనించుట నుండి మనము తెలుసుకున్నాము. యేసే క్రీస్తని ఆత్మ చేత తాను సాక్ష్యము పొందిన తరువాత కూడ తాను రక్షకుని ఎరగనని పేతురు నిరాకరించాడు. మోర్మన్ యొక్క గ్రంథము యొక్క ముగ్గురు సాక్షులు మోర్మన్ గ్రంథము దేవుని వాక్యమని నేరైన సాక్ష్యము వారికివ్వబడ్డారు, అయినప్పటికిని తరువాత వారు ప్రభువు యొక్క సంఘ ప్రవక్తగా జోసఫ్ స్మిత్‌ను ఆమోదించుటకు వారి సామర్ధ్యమునందు వెనుకంజవేసారు.

ఆల్మా గ్రంథములో వర్ణించబడినట్లుగా, మన హృదయాలలో ఒక మార్పు మనకవసరము: "మరియు అదేసంగతిని వారందరు వారి యొక్క హృదయములు పరివర్తన చెందినవని కీడు చేయుటకు వారికి ఎట్టి కోరిక లేక ఉన్నారని జనులకు ప్రకటించిరి" (ఆల్మా 19:33; మోషైయ 5:2 కూడ చూడుము).

ఆయన సువార్తకు మనము నిజముగా మార్పు చెందినప్పుడు, మన హృదయాలు స్వార్ధపూరితమైన ఆలోచనలనుండి త్రిప్పబడతాయని, మరియు ఇతరులు నిత్య జీవమువైపు పైకి కదిలినప్పుడు వారిని పైకెత్తుటకు సేవ వైపు మరలుతాయని ప్రభువు మనకు బోధించారు. ఆ మార్పును పొందుటకు, మనము ప్రార్ధన చేయగలము

మరియు యేసు క్రీస్తు యొక్క ప్రాయశ్చిత్తఃము ద్వారా సాధ్యము చేయబడు క్రొత్త సృష్టి అగుటకు విశ్వాసమునందు పని చేయగలము.

స్వార్ధము బట్టి పశ్చాత్తాపపడుటకు విశ్వాసము కొరకు మరియు మనకంటె ఎక్కువగా ఇతరుల కొరకు శ్రద్ధ తీసుకొను వరము కొరకు విశ్వాసము కొరకు ప్రార్ధించుట ద్వారా మనము ప్రార్ధన చేయగలము. గర్వము మరియు ద్వేషము ప్రక్కన పెట్టుటకు శక్తి కొరకు మనము ప్రార్ధన చేయగలము.

దేవుని వాక్యము కొరకు ప్రేమ మరియు క్రీస్తు యొక్క ప్రేమ కొరకు వరమును పొందుటకు ప్రార్ధన ముఖ్యమైనది (మొరోనై 7:47–48 చూడుము). రెండు కలసి వస్తాయి. దేవుని వాక్యమును మనము చదివి, ధ్యానించి, మరియు ప్రార్ధించినప్పుడు, మనము దానిని ప్రేమించగలుగుతాము. ప్రభువు దానిని మన హృదయాలలో ఉంచుతారు. ఆ ప్రేమను మనము అనుభూతి చెందినప్పుడు, మనము ప్రభువును ఇంకా ఎక్కువగా, ఎక్కువగా ప్రేమించుట ప్రారంభిస్తాము. దానితోపాటు మన మార్గములో దేవుడు ఉంచు వారిని బలపరచుటకు బదులుగా మనకవరసరమైన ఇతరుల కొరకు ప్రేమ కలుగును.

ఉదాహరణకు, మిషనరీలు బోధించాలని ప్రభువు కోరుచున్నవారిని గుర్తించుటకు మనము ప్రార్ధించగలము. దేనిని బోధించి, సాక్ష్యమివ్వాలో ఆత్మ ద్వారా తెలుసుకొనుటకు విశ్వాసమునందు పూర్తి-కాల మిషనరీలు ప్రార్ధించగలరు. వారు కలుసుకొన్న ప్రతిఒక్కరికి ఆయన ప్రేమను వారు అనుభూతిచెందునట్లు ప్రభువు వారిని అనుమతించునట్లు వారు విశ్వాసమునందు ప్రార్ధన చేయగలరు. మిషనరీలు తాము కలుసుకొన్న ప్రతిఒక్కరిని బాప్తీస్మపు నీళ్ళ వద్దకు మరియు పరిశుద్ధాత్మ వరమునకు తీసుకొనిరాలేరు. కాని వారు పరిశుద్ధాత్మను సహవాసిగా కలిగియుండగలరు. వారి సేవ ద్వారా మరియు పరిశుద్ధాత్మ యొక్క సహాయముతో, అప్పుడు మిషనరీలు, తగిన కాలములో వారి హృదయాలలో మార్పు చెందగలరు.

యేసు క్రీస్తు యొక్క సువార్తతో ఇతరులను బలపరచుటకు విశ్వాసమునందు పని చేయుటకు జీవితకాలము మనము నిస్వార్ధముగా కొనసాగించినప్పుడు ఆ మార్పు మరలా మరలా క్రొత్తదిగా చేయబడును. మార్పు ఏకైక సంఘటన కాదు లేక జీవితములో ఒక సమయములో ఉండేది మాత్రమే కాదు కాని నిరంతర ప్రక్రియ. మనము రక్షకుని చూచినప్పుడు మరియు మనము ఆయనవలె మారినట్లు కనుగొన్నప్పుడు, ఆ పరిపూర్ణమైన దినము వరకు జీవితము ప్రకాశమైనది కాగలదు. ప్రభువు ప్రయాణమును ఈ విధంగా వివరించారు: "దేవునికి సంబంధించినది వెలుగు; మరియు ఆ వెలుగును పొంది, దేవునియందు కొనసాగువాడు, ఎక్కువ వెలుగును పొందును; మరియు ఆ వెలుగు ఆ పరిపూర్ణమైన దినము వరకు మిక్కిలి ప్రకాశవంతముగా ఎదుగును" (సి మరియు ని 50:24).

అది మనలో ప్రతిఒక్కరికి సాధ్యమని నేను మీకు వాగ్దానమిచ్చుచున్నాను.

---

**ఈ సందేశము నుండి బోధించుట**

మార్పు ఒకసారి జరిగే సంఘటన కంటె కొనసాగు ప్రక్రియ అని బోధించుటకు పన్నెండు మంది అపొస్తలుల కోరము యొక్క ఎల్డర్ డేవిడ్ ఎ. బెడ్నార్ "ఊరగాయ ఉపమానము" ఉపయోగించారు: "వరుస వెంబడి వరుస మరియు సూత్రము వెంబడి సూత్రము, క్రమముగా, దాదాపు మన ప్రేరేపణలు, మన ఆలోచనలు, మన మాటలు, మరియు మన క్రియలు దేవుని చిత్తముతో ఏకమవుతాయి" ("Ye Must Be Born Again," *Liahona,* May 2007, 19). మీరు బోధించువారితో ఊరగాయ ఉపమానమును సమీక్షించుటకు ఆలోచించుము. అధ్యక్షులు ఐరింగ్ మరియు ఎల్డర్ బెడ్నార్ చర్చించిన క్రమమైన మార్పు ప్రక్రియలో స్థిరముగా ముందుకు సాగుటకు మనలో ప్రతిఒక్కరు చేయగలదేమిటి?

## యువత

# నా హృదయములో మార్పు

**డాంటీ బైరాడో చేత**

యేసు క్రీస్తు యొక్క పునఃస్థాపించబడిన సువార్త గురించి నేను మొదట నేర్చుకున్నప్పుడు, దాని సత్యమును గూర్చి ఆత్మ సాక్ష్యమిచ్చుట నేను అనుభూతిచెందాను. ప్రార్ధన ద్వారా, నా సాక్ష్యము ఇంకా ఎక్కువ స్థిరమైనదయ్యేను, మరియు నేను బాప్తీస్మము పొందుటకు నిర్ణయించాను.

నా బాప్తీస్మము తరువాత వెంటనే, నా వార్డులో జనులు ఒక మిషను సేవ చేయుట గురించి నేనేలా భావిస్తున్నానో అడగసాగారు. ఏమి చెప్పాలో నాకు ఖచ్చితంగా నాకు తెలియదు. నా కుటుంబమును మరియు పాఠశాలను వదలి మిషను సేవ చేయాలనే ఆలోచన అర్థరహితమైనదిగా కనబడింది.

తరువాత ఒకరోజు నేను నా మార్పు గురించి ఆలోచించసాగాను. నాకు బోధించిన మిషనరీలను నేను గుర్తుచేసుకున్నాను, వారు నా ప్రశ్నలకు ఓపికతో జవాబిచ్చారు మరియు సువార్తను అర్థము చేసుకొనుటకు నాకు సహాయపడ్డారు. వారి సహాయము లేకుండా నేను, ఎన్నటికీ నిజమైన సంఘమును కనుగొనలేనని నేను గ్రహించాను. ఆ గ్రహింపును నేను పొందిన వెంటనే, సేవ చేయాలనే కోరిక నాలో వికసించింది. నేను పూర్తి-కాల మిషను సేవ చేయాలని ఆత్మ నాతో చెప్పుటను నేను భావించగలిగాను.

మిషనరీ కార్యము మన పరలోక తండ్రి యొక్క కార్యమని మరియు పునఃస్థాపించబడిన సువార్త యొక్క అద్భుతమైన జ్ఞానమునకు ఆత్మలను తెచ్చుటకు మనము సహాయపడగలమని నేనెరుగుదును.

**రచయత ఫోర్టాలిజా, బ్రెజిల్‌లో నివసించును.**

## పిల్లలు

# మీ సాక్ష్యమును ప్రకాశవంతముగా మండనియ్యుము

ఒక సాక్ష్యమును పొందుట ఒక మంటను వెలిగించుట వలె ఉన్నది. మంట మండుటను కొనసాగించుటకు మనము కలప చేర్చినట్లుగా, మన సాక్ష్యములను ప్రకాశవంతముగా ఉండుటకు సహాయపడుటకు ప్రార్థన చేయాలి, పశ్చాత్తాపపడాలి, ఇతరులకు సేవ చేయాలి, లేఖనాలను అధ్యయనము చేయాలి, మరియు ఆజ్ఞలను పాటించాలి.

మీ సాక్ష్యమును ఎలా నిర్మించాలో ఎక్కువగా నేర్చుకొనుటకు, క్రిందివ్వబడిన లేఖనాలలో ప్రతీదానిని చదువుము. ఐదు పెద్ద జ్వాలలతో మంటను గీయుము. మీరు చదివిన ప్రతీ లేఖనము కొరకు ఒక జ్వాలలో రంగు వేయుము. మీరు ఎక్కువగా లేఖనాలను చదివేకొద్దీ, మంట —మీ సాక్ష్యము ప్రకాశవంతమైనదగును!

మోషైయ 2:17

ఆల్మా 5:46

ఆల్మా 32:27

3 నీఫై 15:10

యోహాను 5:39

© 2015 by Intellectual Reserve, Inc. అన్ని హక్కులు కలిగియున్నది. భారతదేశము నందు ముద్రించబడినది. ఆంగ్ల ఆమోదము: 6/14. అనువాద ఆమోదము: 6/14. Translation of *First Presidency Message, January 2015* యొక్క అనువాదము. Telugu 12582 421

దర్శించి బోధించు సందేశము, ఫిబ్రవరి 2015

విశ్వాసము, కుటుంబము, ఉపశమనము

# యేసు క్రీస్తు యొక్క లక్షణాలు: పాపము లేకుండా

*ప్రార్థనాపూర్వకంగా ఈ సందేశాన్ని చదువుము, మరియు ఏది పంచుకోవాలో తెలుసుకొనుటకు వెదకుము. రక్షకుని యొక్క జీవితమును మరియు పాత్రలను గ్రహించుట ఆయన యందు మీ విశ్వాసమును ఎలా వృద్ధి చేయును మరియు దర్శించు బోధన ద్వారా మీరు కావలికాయువారిని దీవించును? అదనపు సమాచారము కొరకు, చూడుము.*

*రక్షకుని యొక్క మిషను దశలను వివరించు దర్శించి బోధించు సందేశముల పరంపరల యొక్క భాగమిది.*

మన రక్షకుడైన యేసు క్రీస్తు, మానవాళి కొరకు ప్రాయశ్చిత్తఃము చేయుటకు సామర్ధ్యముగల ఏకైక వ్యక్తి. "యేసు క్రీస్తు దోషములేని గొఱ్ఱెపిల్ల, బలిపీఠముపై ఇష్టపూర్వకంగా తనను తాను అప్పగించుకున్నాడు మరియు మన పాపముల కొరకు మూల్యమును చెల్లించారు," అని ప్రథమ అధ్యక్షత్వములో రెండవ సలహాదారులు అధ్యక్షులు డీటర్ ఎఫ్. ఉఖ్‌డార్ఫ్ అన్నారు. యేసు క్రీస్తు పాపములేకుండా ఉన్నారని గ్రహించుట ఆయన యందు మన విశ్వాసము వృద్ధి చేసుకొనుటకు మరియు ఆయన ఆజ్ఞలను పాటించుటకు, పశ్చాత్తాపపడుటకు, మరియు పరిశుద్ధులుగా అగుటకు ప్రయాసపడుటకు మనకు సహాయపడగలదు.

"యేసు, . . . శరీరము మరియు ఆత్మగల వ్యక్తి, కాని ఆయన శోధనకు లోబడలేదు" (మోషైయ 15:5 చూడుము), పన్నెండు మంది అపొస్తలుల కోరము యొక్క ఎల్డర్ టాడ్ క్రిస్టాఫర్సన్ చెప్పారు. "మనము ఆయనవైపు తిరగగలము . . . ఎందుకనగా ఆయన గ్రహిస్తారు. ఆయన పోరాటమును గ్రహిస్తారు, మరియు పోరాటమును ఎలా జయించాలో కూడ ఆయన గ్రహిస్తారు. . . .

". . . ఆయన ప్రాయశ్చిత్తఃము యొక్క శక్తి మనలోని పాపపు ప్రభావములను తుడిచివేయగలదు. మనము పశ్చాత్తాపపడినప్పుడు, ఆయన ప్రాయశ్చిత్తఃము చేయు కనికరము మనల్ని సమర్థిస్తుంది మరియు శుద్ధులుగా చేస్తుంది (3 నీఫై 27:16–20 చూడుము). అది మనము వశముకానట్లుగా, మనము శోధనకు లోబడనట్లుగా ఉండును.

"క్రీస్తు యొక్క మార్గమును వెంబడించుటకు మనము ప్రతీరోజు మరియు ప్రతీ వారము ప్రయత్నించినప్పుడు, మన ఆత్మలు దాని ఆధిక్యతను వక్కాణిస్తాయి, లోపలి యుద్ధము అణచివేయబడును, మరియు శోధనలు ఇబ్బందిపెట్టుట ఆపివేస్తాయి."[2]

***అదనపు లేఖనాలు***

మత్తయి 5:48; యోహాను 8:7; హెబ్రీయులకు 4:15; 2 నీఫై 2:5–6

***లేఖనములనుండి***

ఆయన దైవిక కుమారత్వము, ఆయన పాపరహితమైన జీవితము, ఆయన బాధ, మరియు గెత్సేమనే వనములో ఆయన రక్తము చిందించుట, సిలువపై ఆయన మరణము మరియు సమాధినుండి ఆయన పునరుత్థానము ద్వారా మన పాపములకు వెల రక్షకుడు చెల్లించారు. యేసు క్రీస్తు యొక్క ప్రాయశ్చిత్తఃము ద్వారా, మన పాపములకు మనము పశ్చాత్తాపపడినప్పుడు, మనము మరలా శుద్ధులవుతాము.

రాజైన బెంజిమెన్ తన జనులకు యేసు క్రీస్తు యొక్క ప్రాయశ్చిత్తఃమును గూర్చి బోధించాడు మరియు తరువాత వారు అతని మాటలను విశ్వసించుచున్నారా అని అడిగాడు. "మరియు వారందరు ఇట్లనుచూ ఏక స్వరముతో కేక వేసి చెప్పిరి; . . . ఆత్మ . . . మేము చెడు చేయుటకు ఇక ఏ మాత్రము కోరిక లేక కానీ నిరంతరము మంచి చేయుటకు కోరిక కలిగియుండునట్లు మా యందు లేక మా హృదయములందు ఒక గొప్ప మార్పు కలుగజేసెను. . . .

"మేము ఆయన చిత్తమును చేయుటకు మరియు ఆయన మాకు ఆజ్ఞాపించిన ఆయన ఆజ్ఞలను అన్ని విషయములలో మా శేష దినములన్నియు లోబడుటకు మా దేవుని యొక్క నిబంధనలోనికి ప్రవేశించుటకు మేము ఆశించుచున్నాము" (మోషైయ 5:1–2, 5).

“చెడు చేయుటకు ఇక ఏ మాత్రము కోరిక లేక కానీ నిరంతరము మంచి చేయుటకు కోరిక కలిగియుండిన” (మోషైయ 5:2) రాజైన బెంజిమెన్ జనుల వలె మనము కూడ “బలమైన మార్పు” కలిగియుండగలము.

**వివరణలు**

1. Dieter F. Uchtdorf, “You Can Do It Now!” *Liahona,* Nov. 2013, 56.
2. D. Todd Christofferson, “That They May Be One in Us,” *Liahona,* Nov. 2002, 71.

### *దీనిని పరిగణించుము*

శుద్ధులుగా ఉండుట పరిపూర్ణముగా ఉండుట నుండి ఏలా భిన్నంగా ఉన్నది?

© 2015 by by Intellectual Reserve, Inc. అన్ని హక్కులు కలిగియున్నది. భారతదేశము నందు ముద్రించబడినది. ఆంగ్ల ఆమోదము: 6/14. అనువాద ఆమోదము: 6/14. Translation of *Visiting Teaching Message, February 2015* యొక్క అనువాదము. Telugu. 12332 421